నమస్తే ఆంధ్ర.కాం
సకల వార్తల విందు
namastheandhra.com ...news all the way

# న్యూజెర్సీలో 2011 వేదిక : నాట్స్

ఓర్లాండోలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన నాట్స్ వేడుకలు ముగిసాయి. బహిరంగంగా ప్రకటించక పోయినప్పటికీ తానా వేడుకలకు పోటీగా, ప్రత్యామ్నాయంగా అనిపించేలా నిర్వహించిన ఈ నార్త్ అమెరికా తెలుగు సంఘం (నాట్స్) వేడుకలు మూడు రోజుల పాటూ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఇప్పటి వరకు అమెరికాలో ఒక్క కచేరీ కూడా చేసి ఎరుగని సంగీత దర్శకుడు కీరవాణిని పిలిపించడం ద్వారా కూడా... నాట్స్ నిర్వాహకులు ఈ కార్యక్రమం ఎక్కువ మంది తెలుగు వారికి చేరవ అయ్యేలా ఘనంగా నిర్వహించారు.

'తెలుగు సంబరాలు' పేరిట నిర్వహిస్తున్న నాట్స్ తర్వాతి వేడుకలను 2011లో నిర్వహించనున్నట్లు సంస్థ కార్యవర్గం ప్రకటించారు. సంస్థ నూతన అధ్యక్షుడుగా నియమితులైన రవి మాదల, కోనేరు శ్రీనివాస్ తదితరులు ఈ మేరకు 2011లో నిర్వహించబోయే ఉత్సవాల వివరాలను కూడా వెల్లడించారు. నాట్స్ రెండో మహాసభలో న్యూజెర్సీలో జరుగుతాయని నిర్వాహకులు ప్రకటించారు.